RNI No.: APTEL/2022/83523

**వసంత ప్రభ** తెలుగు దిన పత్రిక

సంపుటి (Volum) -04 సంచిక (Issue)-33 విజయవాడ | శుక్రవారం 25 జులై 2025 | పేజీలు : 4 | వెల: రూ. 2/-

## మాజీ మంత్రి అనిల్‌కు పోలీసుల నోటీసులు

**అమరావతి, ప్రభ ప్రతినిధి :** కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని దూషించిన కేసులో వైసీపీ నేత, మాజీ మంత్రి అనిల్ కుమార్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఈ నెల 26న ఉదయం 10 గంటలకు విచారణకు హాజరు కావాలని నోటీసులో పేర్కొన్నారు. ఆయన ఇంట్లో లేకపోవడంతో నివాసానికి కోవూరు ఎస్ఐ రంగనాథ్ గౌడ్ నోటీసులు అంటించారు. కాగా, ఈ కేసులో ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డికి కూడా పోలీసులు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే.

**విలేకర్లు కావలెను**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా ప్రచురితమవుతూ పాఠకుల ఆదరణ పొందుతున్న ప్రభ తెలుగు దిన పత్రికలోకి విలేకరులను ఆహ్వానిస్తున్నాం. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు బ్యూరో ఇన్‌చార్జులు, స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల స్థాయి విలేకర్లు కావలెను.

ఎడిటర్ :9494181170

## వైసీపీ నేతలవి మొసలి కన్నీళ్లు



**చింతలపూడి, ప్రభ ప్రతినిధి :** కూటమి ప్రభుత్వం తమపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేస్తోందని వైసీపీ నేతలు మొసలి కన్నీరు కారుస్తున్నారని, అవి అక్రమ అరెస్టులు కావని సిట్ విచారణ జరిపిన తర్వాత తీసుకుంటున్న చర్యలని హోం మంత్రి వంగలపూడి అనిత స్పష్టంచేశారు. ఏలూరు జిల్లా చింతలపూడిలో బుధవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ అక్రమ కేసు లు, అరెస్టులంటే వైసీపీ పాలనలో పెట్టిన కేసులేనన్నారు. ప్రజలు రాక్షస పాలనకు తెరదింపి కూటమికి 164 సీట్లు ఇచ్చారని చెప్పారు. ఒక్క ఏడాదిలోనే ఈ పాలన బాగుంటే వచ్చే నాలుగేళ్లల్లో ఏ విధంగా అభివృద్ధి చేయాలన్న రూపకల్పన జరుగుతోందని తెలిపారు. సమావేశంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో మరిన్ని నూతన పరిశ్రమలకు కేబినెట్ ఆమోదం



**అమరావతి, ప్రభ ప్రతినిధి ; :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏపీ సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. ఏపీలో మొత్తం రూ. 70వేల కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటన్నింటినీ గ్రౌండ్ చేయించిన పక్షంలో లక్షమందికి ఉద్యోగాలు వస్తాయని సీఎం తెలిపారు. వీటిని మనం వెంటబడి మరీ గ్రౌండ్ చేయించాలని సూచించారు. ఐటీ, రెన్యువబుల్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్, డ్రోన్, ఆటోమొబైల్స్ రంగాల్లో ఈ పరిశ్రమలు వస్తున్నాయని ముఖ్యమంత్రి వివరించారు. త్వరలో ఇల్లు లేని నిరుపేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇచ్చే కార్యక్రమం వెంటనే చేపట్టాలని.. ఈ విషయంపై అందరూ దృష్టి సారించాలని మంత్రులకు మార్గనిర్దేశం చేశారు సీఎం చంద్రబాబు. క్వాంటమ్ వ్యాలీ మాదిరిగా మనం గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీలో కూడా అందరి కంటే ముందు ఉండాలని.. దీనివల్ల మనకు ప్రయోజనం ఎక్కువగా ఉంటుందని చెప్పుకొచ్చారు. సింగపూర్‌తో సంబంధాలపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయినప్పుడు మన చూపించిన చొరవతో సింగపూర్ ప్రభుత్వం ముందుకు వచ్చి సహాయం చేసిందని గుర్తు చేశారు. సింగపూర్ ప్రభుత్వం కూడా అలానే సహాయం చేసిందని ఉద్ఘాటించారు సీఎం చంద్రబాబు. గతంలో అమరావతి రాజధానిలో స్టార్టప్ ఏరియా అభివృద్ధికి సింగపూర్ కన్సార్టియం ముందుకు వచ్చిందని.. కానీ ప్రభుత్వం మారిన తర్వాత ఆ కంపెనీ నిర్వాహకులను అప్పటి సీఎం జగన్ వెళ్లగొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కంపెనీ నిర్వాహకులపై జగన్ ప్రభుత్వం అవినీతి ముద్ర వేసిందని ధ్వజమెత్తారు. సింగపూర్ కన్సార్టియం నిర్వాహకులపై కేసు పెట్టేందుకు కూడా ప్రయత్నం చేశారని.. దీంతో వాళ్లు ఏపీపై పూర్తిగా అసంతృప్తి వ్యక్తం చేశారని అన్నారు. సింగపూర్‌తో సంబంధాలు అన్నింటిని కూడా జగన్ చెడగొట్టారని.. అందుకనే వాళ్లతో మళ్లీ మన సంబంధాలను పునరుద్ధరించుకోవాలని సూచించారు సీఎం చంద్రబాబు. సింగపూర్ కన్సార్టియం నిర్వాహకులు సీడ్ క్యాపిటల్ మినహా ఏ ప్రాజెక్ట్ అయినా చేపడతామని అంటున్నారని సీఎం గుర్తుచేశారు. 2024 నుంచి 2025 సంవత్సరానికి నీటి పన్నుపై వడ్డీని పూర్తిగా రద్దు చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే తిరుపతి తొక్కిసలాటపై జస్టిస్ సత్యనారాయణ మూర్తి ఇచ్చిన కమిషన్ నివేదికపై చర్చించారు. ఇరువురు అధికారులపై చర్యలు తీసుకోవాలని మంత్రిమండలి ఆదేశాలు జారీ చేసింది. గో సంరక్షణ అధికారి, మరో డీఎస్పీపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కేబినెట్ ఆదేశించింది. కాగా, అప్పటి తిరుపతి ఎస్పీ సుబ్బారాయుడుకి క్లీన్ చిట్ ఇచ్చింది ఏకసభ్య కమిషన్. తిరుపతిలో భవనాల క్రమబద్ధీకరణ విషయంలో మరోసారి చర్చించి నిర్ణయం తీసుకోవాలని, అలాగే తిరుపతిలో స్పష్టమైన చట్టం తేవాలని కేబినెట్ భావించింది. ఈ సారి క్రమబద్ధీకరణ చేసిన తర్వాత చట్టం తీసుకువచ్చి భవిష్యత్‌లో ఏలాంటి అక్రమ నిర్మాణాలు చేయకుండా చూడాలని నిర్ణయించింది కేబినెట్. ఇలా ఎన్ని రోజులు క్రమబద్ధీకరణ చేసుకుంటూ వెళ్తామని కేబినెట్‌లో వ్యాఖ్యానించారు

## ఈ నెల 26 నుంచి సింగపూర్‌లో సీఎం చంద్రబాబు పర్యటన



**అమరావతి, ప్రభ ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్ లో పర్యటించనున్నారు. ఈ నెల 26 నుంచి 31వ తేదీ వరకు 6 రోజుల పాటు ఆయన సింగపూర్ లో పర్యటించి దిగ్గజ సంస్థల ప్రతినిధులు, యాజమాన్యాలు, ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలతో భేటీ కానున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత దావోస్ పర్యటనకు వెళ్లిన సీఎం... రెండో విదేశీ పర్యటనగా సింగపూర్ కు వెళుతున్నారు. బ్రాండ్ ఏపీ ప్రమోషన్ తో రాష్ట్రానికి పెట్టుబడులను సాధించేందుకు ఈ పర్యటనను వేదిక చేసుకోనున్నారు. ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన పారిశ్రామిక పాలసీలు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజెనెస్ విధానాలను వివరించి పెట్టుబడుదారులను ఆహ్వానించనున్నారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవేలు, హార్బర్లు, భూముల లభ్యత, కనెక్టివిటీ, 1053 కి.మీ తీర ప్రాంతం, నిపుణులైన మానవ వనరులు గురించి వివరించనున్నారు. అలాగే పారిశ్రామిక వేత్తలను పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోరనున్నారు. 6 రోజుల పర్యటనలో సీఈఓలు, కంపెనీల ప్రతినిధులతో భేటీ కానున్నారు. మొదటి రోజు... సింగపూర్ సహా సమీప దేశాల్లో నివసిస్తున్న ప్రవాసాంధ్రుల సంఘం నిర్వహించే 'తెలుగు డయాస్పోరా' సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. ఏపీలో పెట్టబడులపై ఆయా దేశాల వారిని ఆహ్వానించనున్నారు. పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పీ4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సీఎం పారిశ్రామిక వేత్తలను కోరనున్నారు. ఏపీలో పోర్టు ఆధారిత ప్రాజెక్టులు, సెమీ కండక్టర్లు, ఏఐ, డేటా సెంటర్ల ఏర్పాటుకు సంబంధించిన పెట్టుబడులపై ముఖ్యమంత్రి చర్చించనున్నారు. ఈ ఏడాది నవంబరులో విశాఖలో నిర్వహించే పెట్టుబడుల సదస్సుకు సింగపూర్ పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించేందుకు గానూ ఆ దేశానికి చెందిన ప్రముఖులతోనూ ముఖ్యమంత్రి భేటీ కానున్నారు. డిజిటల్ ఎకానమీ, ఫిన్‌టెక్‌పై నిర్వహించే బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశాల్లో కూడా ముఖ్యమంత్రి పాల్గొంటారు. అలాగే సింగపూర్‌లో నిర్వహించే బిజినెస్ రోడ్ షోకు హాజరవుతారు. ఆ దేశంలోని వివిధ మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్ కేంద్రాలను కూడా సీఎం సందర్శించనున్నారు.

# అమరావతి క్వాంటం వ్యాలీలో క్యూపీఐఏఐ భాగస్వామ్యం



**అమరావతి, ప్రభ ప్రతినిధి ::** నేషనల్ క్వాంటం మిషన్‌లో భాగంగా అమరావతిలో ఏర్పాటు చేస్తున్న క్వాంటం వ్యాలీలో క్యూపీఐఏఐ సంస్థ భాగస్వామ్యం కానుంది. అధునాతన 8 క్యూబిక్ క్వాంటం కంప్యూటర్ల ఏర్పాటుకు ఆ సంస్థ ముందుకొచ్చింది. ఈ మేరకు అమరావతి సచివాలయంలో సీఎం చంద్రబాబుతో ఆ సంస్థ వ్యవస్థాపకులు నాగేంద్ర నాగరాజన్ సమావేశమయ్యారు. ప్రజల ప్రయోజనాల కోసం ఉపకరించే ఆవిష్కరణలు, విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కూడా ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. రాష్ట్రంలో వివిధ పంటల సాగులో కచ్చితత్వం, తెగుళ్లకు సంబంధించిన అంశాలను అంచనా వేసేందుకు క్వాంటం కంప్యూటింగ్ ఉపకరించాలని చంద్రబాబు ఆకాక్షించారు. వ్యవసాయ ఉత్పత్తి పెరిగేలా సూచనలు, సలహాలను సకాలంలో ఇవ్వటం ద్వారా రైతుల ఆదాయాలను మెరుగు పరిచేందుకు దోహదపడాలన్నారు. రాష్ట్రంలో నీటి వనరులను సమర్థంగా నిర్వహించేందుకు వీలుగా క్వాంటం టెక్నాలజీని వాడాలని సూచించారు.

## మద్యం కుంభకోణం.. ప్రజలకు జగన్ సూటిగా సమాధానం చెప్పాలి: షర్మిల



**గన్నవరం, ప్రభ ప్రతినిధి :** వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణం వెనుక కుట్రలను పూర్తిగా వెలికితీయాలని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల అన్నారు. ఇది ఓ ఆర్థిక నేరమని.. బ్లాక్ మనీ కోసమే డిజిటల్ పేమెంట్‌ను నిలిపివేశారని ఆరోపించారు. ప్రజలకు మాజీ సీఎం జగన్ సూటిగా సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. గన్నవరం విమానాశ్రయంలో మీడియాతో షర్మిల మాట్లాడారు. "మద్యం కుంభకోణంలో తయారీ నుంచి చివరి కొనుగోలు వరకు అవినీతి జరిగిందని అర్థమవుతోంది. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఈ డిజిటల్ యుగంలోనూ కేవలం నగదు రూపంలో అమ్మకాలు చేశారు. రూ. 3500 కోట్ల మద్యం స్కాం మాత్రమే కాదు.. పన్నులు ఎగ్గొట్టాలని క్యాష్‌తోనే అమ్మకాలు చేశారు. ఈ మొత్తం వ్యవహారంపై పూర్తి విచారణ జరగాలి. నాన్ డ్యూటీ పేమెంట్‌లు మొత్తం బ్లాక్‌లో జరిగాయి. బ్రాండెడ్ మద్యాన్ని నిలిపివేసి.. చీప్ లిక్కర్‌ను ఎందుకు ప్రోత్సహించారు? ఇదంతా కుట్రతో జరిగింది. ఐదేళ్లలో 30లక్షల మందికి కిడ్నీ సమస్యలు వచ్చాయి. 30వేల మందికి పైగా చనిపోయారు. సిట్, సీఎం చంద్రబాబు ఈ అంశాలపై దృష్టి పెట్టాలి. నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ ఎంత అమ్మారో తేల్చాలి. డిజిటల్ పేమెంట్ ఆపడం వెనుకే అవినీతి ఉంది. జగన్ కూడా వీటికి సమాధానం చెప్పాలి. అసెంబ్లీ సమావేశాలకు వెళ్లి కేవలం క్యాష్ విధానం ద్వారానే మద్యం అమ్మకాలు ఎందుకు చేశారో ప్రజలకు తెలపాలి. ఆయన తనకు అనుకూలంగా ఉన్న అంశాలనే తరచూ చెబుతున్నారు. రుషికొండను ఎందుకు తవ్వారో ఇంతవరకు సమాధానం చెప్పలేదు. వివేకా హత్య కేసులో సాక్షి ఛానల్ తొలుత హార్ట్ ఎటాక్ అని ఎందుకు ప్రసారం చేసిందో తెలియదు. అసలు అంశాలను మరుగున పెట్టి ప్రజల్ని మభ్యపెట్టడంలో జగన్ దిట్ట" అని షర్మిల వ్యాఖ్యానించారు.

# తెలంగాణలో చేపట్టిన సర్వే దేశానికి ఆదర్శం కావాలి: ఖర్గే



**ఢిల్లీ:** తెలంగాణలో శాస్త్రీయంగా నిర్వహించిన సామాజిక, ఆర్థిక సర్వే దేశానికి ఆదర్శం కావాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఉద్ఘాటించారు. తెలంగాణ సర్వే ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యాసంస్థల్లో ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సిఫారసు చేస్తోందని తెలిపారు. బీసీ బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి ఆమోదం కోసం ఎదురు చూస్తోందని వెల్లడించారు. ఈ చారిత్రాత్మక ప్రయత్నంలో కృషి చేసిన విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి నేతృత్వంలోని బృందానికి కృతజ్ఞతలు తెలిపారు మల్లికార్జున ఖర్గే. కాంగ్రెస్ అధ్యక్షుడు, తెలంగాణ సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రిమండలి, ఎంపీలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో మల్లికార్జున ఖర్గే పోస్ట్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ సామాజిక న్యాయం 2.0 ఉద్యమాన్ని ప్రారంభించిందని చెప్పుకొచ్చారు. బలహీన వర్గాల కోసమే ఈ న్యాయ పోరాటమని నొక్కిచెప్పారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ నిరంతర పోరాటం చేస్తోందని ఉద్ఘాటించారు. దశాబ్దాలుగా పక్కకు నెట్టివేయబడిన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల ప్రజల గళంగా కాంగ్రెస్ పనిచేస్తోందని స్పష్టం చేశారు మల్లికార్జున ఖర్గే. దేశ జనాభాలో మెజార్టీ సంఖ్య అయినా కార్పొరేట్ బోర్డులు, న్యాయవ్యవస్థ, బ్యూరోక్రసీ, ఉన్నత విద్యాసంస్థల్లో వర్ణహీనత కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర విశ్వవిద్యాలయాల్లో కూడా అన్యాయం జరుగుతోందని.. ఈ విషయాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావించారని గుర్తుచేశారు. 80 శాతం ఓబీసీ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని.. అలాగే 83 శాతం ఎస్టీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వివరించారు. దేశవ్యాప్తంగా జాతీయ కుల గణాంకాల సమీక్ష జరపాలని డిమాండ్ చేశారు. ప్రజల ఒత్తిడికి లోనై కులగణనకు మోదీ ప్రభుత్వం అంగీకారం తెలిపిందని... కానీ 50 శాతం రిజర్వేషన్ పరిమితిని ఎందుకు తొలగించలేదని మల్లికార్జున ఖర్గే ప్రశ్నించారు.

# సంపాదకీయం

## నితీష్... చంద్రబాబు... బీజేపీ ప్లాన్ అదేనా ?

బీజేపీకి ప్రాణ మిత్రులు వారు. ఈ మాట ఎందుకు అనాల్సి వస్తోంది అంటే కేంద్రంలో ముచ్చటగా మూడవసారి ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందంటే ఏపీ నుంచి టీడీపీ అధినేత చంద్రబాబు, బీహార్ నుంచి జేడీయూ అధినేత నితీస్ కుమార్ అతి ముఖ్య కారణాలు. వారి ఎంపీల మద్దతే ఎన్ డీయేకు ప్రాణ వాయువుగా నిలుస్తోంది. అందుకే వారు బీజేపీకి ప్రాణ మిత్రులు కిందనే లెక్క.అయితే ఈ ఇద్దరు ప్రాణ మిత్రుల విషయంలో బీజేపీ ఆలోచనలు ఎలా ఉన్నాయన్నదే చర్చగా ఉంది. ప్రస్తుతం ఖాళీ అయిన ఉప రాష్ట్రపతి పదవికి బీహార్ సీఎం నితీష్ కుమార్ కి ఇవ్వాలని కాషాయం పార్టీ ఆలోచలను చేస్తోంది అని ప్రచారం సాగుతోంది. ఈ ప్రచారం మేరకే చూసుకున్నా బీజేపీ ఈ ప్రతిపాదన చేస్తోంది అంటే వెనక వ్యూహాలను రాజకీయ వర్గాలకు తెలియనివి కావు. జేడీయూని తగ్గించి వీలైతే తమలో కలుపుకుని బీహార్ ని సోలోగా ఏలాలన్నదే బీజేపీ పెద్దల ఆశ అని అంటున్నారు.నిజానికి నితీష్ కుమార్ విషయం చూస్తే నిన్నటి వరకూ ఏ బాదరా బంధీ లేని రాజకీయ నాయకుడు. వారసత్వ రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ఆయనకు ఒక్కడే కొడుకు నిశాంత్ కుమార్. అయితే నితీష్ ఊరుకున్నా జేడీయూ క్యాడర్ ఊరుకోవడం లేదు. అందుకే నిశాంత్ కుమార్ ని రంగాంలోకి దింపింది. ఆయనను నితీష్ కుమార్ తరువాత నాయకత్వం బాధ్యతలు తీసుకునేలా పావులు కదుపుతోంది.అంటే జేడీయూ నితీష్ కుమార్ తో ఆగిపోవడం లేదు. సరిగ్గా ఇక్కడే బీజేపీ ఇబ్బంది పడుతోంది. అందుకే నితీష్ ని ఉప రాష్ట్రపతిగా చేసి తాము బీహార్ పీఠం మీద కూర్చోవాలని చూస్తోంది. కానీ జేడీయూ నుంచి అంతగా సానుకూలత వ్యక్తం కావడంలేదు అని అంటున్నారు. ఇక ఏపీ సీఎం చంద్రబాబు విషయానికి వస్తే ఆయనకు కూడా ఢిల్లీ స్థాయిలో ఏదైనా రాజ్యాం బద్ధమైన పదవికి ఇవ్వడమో ఏదో చేసి ఏపీలో కూడా విస్తరించాలన్న వ్యూహాలు ఉన్నాయని చెబుతున్నారు. అంతవరకూ ఎందుకు ఉప రాష్ట్రపతి పదవి విషయంలోనే నితీష్ తో పాటు చంద్రబాబు పేరు కూడా ప్రముఖంగా ప్రస్తావనకు వచ్చింది.నిజానికి తన రోజు వారీ జీవితంలో 18 గంటలకు పైగా రాజకీయాలకే కేటాయించే చంద్రబాబు రాజ్యాంగ బద్ధ పదవిలో కుదురుకోరు అని అంటారు. పైగా ఆయన ఏపీలో మరిన్ని ఏళ్ళ పాటు సీఎం గా ఉండాలని క్యాడర్ కోరుకుంటోంది. బాబుకు లోకేష్ అందుకు వచ్చిన వారసుడిగా ఉన్నారు. దాంతో పాటు వ్యూహరచనలో బాబు దిట్ట. ఆయన వద్దకు ఇలాంటి ప్రతిపాదనలు ఏవి వచ్చినా సున్నితంగానే పక్కన పెడతారు అని అంటున్నారు.అయితే ఏపీ బీహార్ ఇలా రెండు కీలక రాష్ట్రాలు ఇద్దరి కీలక మిత్రుల విషయంలో మాత్రం బీజేపీ తనదైన వ్యూహాలతోనే ముందుకు సాగుతుంది అని అంటున్నారు. దానికి ఉప రాష్ట్రపతి పదవి అందులో పరిశీలిస్తున్న పేర్లను చూస్తే అర్థం అవుతోంది అని అంటున్నారు. బాబు వయసు ఏడున్నర పదులు. వచ్చే ఎన్నికల నాటికి ఆయన ఎనభై ఏళ్ళకు చేరువ అవుతారు. దాంతో బాబు రాజకీయాల నుంచి తప్పుకుంటే తాము ముందుకు రావలన్నది ఆలోచన కూడా కావచ్చు.కానీ నితీష్ చంద్రబాబుల విషయంలో బీజేపీ వ్యూహాలు ఎంతమేరకు నెరవేరుతాయన్నది ఎవరూ చెప్పలేరు. దాంతో బీజేపీ పొత్తులు ఎత్తులు మిత్రులు ఇలా వీటి విషయంలో కూడా చర్చ లోతుగానే సాగుతోంది రాజకీయాల్లో అల్టిమేట్ అధికారమే. బీజేపీ దానికి మినహాయింపు కాదు. మరి ఏపీలో బీహార్ లో కమల వికాసం జరగాలంటే ఏమి చేయాలన్నది అందరి కంటే ఆర్ ఎస్ ఎస్ బీజేపీలకే ఎక్కువగా తెలుసు అని అంటారంతా. బీజేపీతో చెలిమిలో ఉన్న బాబు నితీష్ లు సైతం రాజకీయంగా ఉద్ధండులే కాబట్టి ఈ ఎన్డీయే మిత్రుల రాజకీయాలు వ్యూహాలు భవిష్యత్తులో కూడా ఆసక్తికరంగానే ఉంటాయని చెప్పకతప్పదు.

## ప్రజల సమస్యల పరిష్కార వేదికగా సుపరిపాలన



**ఉదయగిరి ప్రభ ఆర్ సి ఇంచార్జ్ :** ప్రజల సమస్యల పరిష్కార వేదికగా సుపరిపాలన సాగుతుందని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ వివరించారు.ప్రజా సమస్యల పరిష్కారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా వింజమూరు పట్టణంలోని గంగ మిట్ట ప్రాంతంలో గురువారం కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి, సుపరిపాలనలో తొలి అడుగు, కరపత్రాలను పంపిణీ చేస్తూ, ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ పథకాలు అందుతున్నాయా లేదా అని అడుగుతూ, ముందుకు నడిచారు. గ్రామంలోని మౌలిక వసతులు, వ్యక్తిగత సమస్యలు, కొందరు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, అధికారులతో మాట్లాడి, సమస్యను పరిష్కరించాలని తెలియజేశారు. తల్లికి వందనం అందిన విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. ప్రభుత్వం తీరు ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. తల్లిదండ్రులకు నూతన విద్యా విధానంపై తెలియజేయాలన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోమండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, సర్పంచ్ నల్లగొండ్ల సృజన,సీనియర్ నాయకులు గణపం సుదర్శన్ రెడ్డి, వనిపెంట సుబ్బారెడ్డి, మంచాల శ్రీనివాసులు నాయుడు, ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య,చల్లా శ్రీనివాసులు యాదవ్, ముంతా శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి, ఏగినేని శ్రీనివాసులు నాయుడు, పాములపాటి మాల్యాద్రి, కె.శ్రీనివాసులు నాయుడు, షేక్ మహబూబ్ బాషా,తిరుపతి ఆచారి, భాషిం ఎరుకల నాయుడు, నీటి సంఘం అధ్యక్షులు దొరస్వామి నాయుడు,జనసేన అధ్యక్షులు బండారు సత్యనారాయణ, బిజెపి అధ్యక్షులు దేగ మధు యాదవ్, షేక్ ఇమ్రాన్, ఎస్ కే బాదుల్లా, బూత్ కన్వీనర్ కృష్ణ, కాటం ప్రసన్నకుమార్,దుద్దుగుంట శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డక్కిలి మండలంలో బాబుష్యూరిటీ మోసంగ్యారెంటీ' కార్యక్రమం




**ప్రభ న్యూస్ - డక్కిలి ప్రతినిధి ( జూలై 24 )** తిరుపతి జిల్లా డక్కిలి మండలం సదరు పంచాయతీ నందు,వైస్సార్సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు,వెంకటగిరి నియోజకవర్గం డక్కిలి మండలం, డక్కిలి పంచాయతీలో బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గ వైస్సార్సీపీ పార్టీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు డక్కిలి మండల వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షుడు చింతల శ్రీనివాసులు రెడ్డి,వైస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలతో కలసి డక్కిలి లో క్యూ ఆర్ కోడ్ ను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు చింతల శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు అధికారంలోకి వచ్చేందుకు చంద్రబాబు అనేక హామీలు ఇచ్చి,తీరా అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను మరచిపోయారని తెలిపారు.రైతులకు అన్నదాత సుఖీభవ పథకంలో విఫలమైన కూటమి ప్రభుత్వం,బీసీలకు 50 సంవత్సరాలుగా పింఛన్ అందిస్తామని మోసం చేసారని, జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా ఉద్యోగులను మోసం చేశారని,నిరుద్యోగ భృతి చెల్లించకపోవడం,విద్యుత్ బిల్లులు అధికంగా పెంచడం,ఇలా చెప్పిన హామీలన్నీ ఇవ్వకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తూ కూటమి ప్రభుత్వం విఫలమైందని,రాష్ట్ర ప్రజలకు తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డక్కిలి మండలం వైస్సార్సీపీ నాయుకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## హరి హర వీరమల్లు మూవీ రిలీజ్ కి వెంకటగిరిలో అభిమానుల సంబరాలు




**ప్రభా ప్రతినిధి.. వెంకటగిరి** వెంకటగిరి పట్టణంలో భ్రమరాంబ సినిమా థియేటర్ నందు హరిహర వీరమల్లు మూవీ రిలీజ్ సందర్భంగా అభిమానులు జనసేన నాయకులు సంబరాలు చేసుకున్నారు గురువారం సినిమా థియేటర్ వద్ద జనసేన పట్టణ అధ్యక్షుడు అనిల్ రామారావు ఆధ్వర్యంలో సంబరాలు ఘనంగా నిర్వహించారు టపాసులు కాల్చి పవన్ కళ్యాణ్ కి గుమ్మడికాయలతో దిష్టి తీసి కేకులు కత్తిరించారు ఈ సందర్భంగా అనిల్ రామారావు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ సినిమా అంటే అభిమానులకే కాదు బాక్సాఫీస్అదో పెద్ద పండగ ఆ పండగ కోసం అభిమానులు ఆసక్తిగాఎదురు చూశారు రాజకీయాల్లో ప్రవేశించి డిప్యూటీ సీఎం బాధ్యతలు చేపట్టిన తరువాత వచ్చిన చిత్రం హరిహర వీరమల్లు ను సినీ థియేటర్లో చూస్తుంటే అభిమానుల ఉత్సాహానికి అవధులు లేవుఈ చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి అంచనాలు నిజమవు తాయని ఆశిస్తున్నాం ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా జాయింట్ సెక్రెటరీ అరవ రాజేష్ జనసేన జిల్లా కార్యదర్శి చామండి రాధమ్మ కోన రవిశంకర్ ఎద్దు రామ్మోహన్ కేసమ్ శెట్టి వెంకటేశ్వరరావు కుమార్ వీర మహిళలు ఉష లత నీటి సంఘం డైరెక్టర్ శీను తదితరులు పాల్గొన్నారు

## గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య జయంతి వేడుక



**ప్రభా ప్రతినిధి.. వెంకటగిరి** వెంకటగిరి పట్టణంలోని మహాత్మా గాంధీ శాఖ గ్రంథాలయం నందు గురువారం గ్రంథాలయ పితామహుడు పద్మశ్రీ అయ్యంకి వెంకటరమణయ్య జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిని తాటిశెట్టి లీలావతి మాట్లాడుతూ గ్రంథాలయ జయంతి సందర్భంగా విద్యార్థులు పాఠకులు ఆయన చిత్రపటానికి కుసుమాంజలి సమర్పించారు వెంకటరమణయ్య తూర్పుగోదావరి జిల్లా కొంకుదురు గ్రామంలో 18 90 జూలై 24 తేదీన జన్మించారు ఆయన ఆయుర్వేదం ప్రకృతి వైద్యంలో సిద్ధహస్తులు పత్రికా సంపాదకుడు గ్రంథాలయ సర్వస్వం అనే పత్రికను నిర్వహించారు ఆయన జీవితం గ్రంథాలయ ఉద్యమం కై కృషి చేశారు 1972లో పద్మశ్రీ పురస్కారం అందుకున్నారు 1979 మార్చి 7వ తేదీ దిభంగతులయ్యారుఅని తెలిపారు జెడ్పి బాలికల ఉన్నత పాఠశాల సోషల్ ఉపాధ్యాయులు వెంకటసుబ్బయ్య విద్యార్థులకు వెంకట రమణయ్య గూర్చి వివరించారు సీనియర్ పాఠకులు కెచెంచు కృష్ణయ్య డి రాధాకృష్ణయ్య సత్యం తదితరులు పాల్గొన్నారు

## బిదుగరాజపట్నం సచివాలయం తనిఖీబిరికార్డుల పరిశీలన ఎంపీడీవో శ్రీనివాసరావు



**ప్రభ వాకాడు ప్రతినిధి** గురువారం వాకాడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు దుగరాజపట్నం సచివాలయాన్ని తనిఖీ చేయడం జరిగింది. సచివాలయానికి సంబంధించిన రికార్డులు మరియు సచివాలయ సిబ్బంది యొక్క హాజరు పట్టిక తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి స్వర్ణాంధ్రఏ2047 పి.4కు సంబంధించిన సర్వే యొక్క స్థితిని పంచాయతీ కార్యదర్శి సురేష్ ని అడిగి తెలుసుకోవడం జరిగింది. వీలైనంత త్వరగా సచివాలయ పరిధిలో ఉన్నటువంటి ఉన్నత కుటుంబాలు ఆక్వా కల్చర్ కి సంబంధించిన వాళ్ళు ప్రవాస భారతీయులు మరియు భూస్వాములను గుర్తించి, ఈ పి4 సర్వే యొక్క ప్రాముఖ్యతను వివరించి ఆంధ్ర రాష్ట్రం పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు యొక్క ఆశయాన్ని గుర్తుంచుకొని సచివాలయ పరిధిలో పేదలుగా(బంగారు కుటుంబాలని) గుర్తించిన వారిని దత్తత తీసుకోవాలని తెలిపారు, వీలైనంత త్వరగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శి సురేష్ కి తెలియజేశారు. ఈ తనిఖీ సందర్భంగా డిజిటల్ అసిస్టెంట్ ప్రవీణ్ వెల్ఫేర్ అసిస్టెంట్ మరియు మహిళా పోలీస్ పాల్గొన్నారు

## గంధ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**ఉదయగిరి ప్రభ ఆర్ సి ఇంచార్జ్:** నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలో ప్రతిష్టాత్మకంగా ప్రతి ఏడాది జరిగే శ్రీశ్రీశ్రీ హజరత్ అబ్దుల్ ఖాదర్ ఖాన్ సావలి గంధమహోత్సవంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ గురువారం పాల్గొన్నారు. దర్గా కమిటీ సభ్యులు ఎమ్మెల్యే గారికి ఘనంగా స్వాగతం పలికారు. దర్గా పరిసరాలన్నీ పరిశీలించి, అనంతరం ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. మత సామరస్యానికి ప్రతీకగా జరిగే గంధ మహోత్సవానికి జిల్లా నుంచే కాకా ఇతర రాష్ట్రాల నుంచి కూడా ప్రతి సంవత్సరం భక్తులు వస్తారు. గంధ మహోత్సవ నిర్వహణ పట్ల భక్తులకు చేసిన ఏర్పాట్ల పట్ల శాసనసభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. భవిష్యత్తులో దర్గా అభివృద్ధికి సహకరిస్తారని అలాగే ఉదయగిరి ప్రాంతా అభివృద్ధికి కూడా ఆయన పూర్తిస్థాయిలో సహకరిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు స్థానిక నాయకులు కమిటీ సభ్యులు స్థానికులు ఉన్నారు.



## స్విమ్స్ ఆధ్వర్యంలో నారాయణవనంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్

**తిరుపతి /ప్రభ న్యూస్/జూలై 24** టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో గురువారం నారాయణవనం మండల కేంద్రంలోని పిహెచ్ సిలో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ముందుగా క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ముందస్తు నివారణ చర్యలపై చిత్రపటాల ద్వారా అవగాహన కల్పించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు.స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో నారాయణవనం వైద్యాధికారులు డాక్టర్ ఎం.దర్శిత్ రాజు, డాక్టర్ బి.రాగసుధ, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చైతన్య భాను, సిహెచ్ఓ హరినాథ్, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీవల్లి, సూపర్వైజర్లు యశోదరమ్మ, వరలక్ష్మీ, ఎంఎల్ హెచ్ పిలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అడవి ఆవుల వేటగాళ్ల పై అటవీ అధికారులు దాడులు




**ప్రభ న్యూస్ - డక్కిలి ప్రతినిధి ( జూలై 24 )** తిరుపతి జిల్లా, డక్కిలి మండలం, ఆల్తూరుపాడు బీట్ పరిధిలో అడవి ఆవులను వేటగాళ్లు విద్యుత్ తీగలు తీసి వాటిని చంపడం జరుగుతుందని తెలుసుకున్న ఫారెస్ట్ డి.ఆర్.ఓ ప్రతాప్ రెడ్డి తన సిబ్బందితో కలిసి అడవిలో గాలింపు చర్యలు చేపట్టాగా వేటగాళ్లు తప్పించుకుని పారిపోగా అక్కడ విద్యుత్ వైర్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ డిఆర్ఓ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ డక్కిలి మండల సమీప గ్రామాలలోని వ్యక్తులు గోమాతగా కొలిచే అడవి ఆవులను కరెంటు తీసి చంపడం చాలా నేరం అలాంటి వ్యక్తులపై ప్రత్యేక దృష్టి పెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.మరియ చుట్టుపక్కల గ్రామాలలోని ప్రజలు తమ బాధ్యతగా తీసుకొని ఇలాంటి పనులు చేస్తున్న వ్యక్తుల గురించి మా అటవీ అధికారులకు తెలియజేయాలని కోరారు.

## శ్రీ కాళహస్తి ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ తొలిసారి సమావేశం




**శ్రీకాళహస్తి : ప్రభ న్యూస్ ఆర్ సి ఇంచార్జ్ :**శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి హాస్పిటల్ నందు ఏర్పాటు చేయవలసిన వసతులు మరియు ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి కావలసిన మౌలిక వసతులపై చర్చించి దాతలు మరియు ప్రభుత్వ సహకారంతో కార్పొరేట్ స్థాయిలో హాస్పిటల్ను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు.సమావేశంలో సభ్యులు వినయ్ కుమార్, సుమతి, రమేష్ బాబు, కుమార్ మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.శ్రీ కాళహస్తి శాసనసభ్యులు వెంకట సుధీర్ రెడ్డి స్నేహితుడు ఆశ్రత ఇన్ఫ్రా అధినేత డి వి ఎస్ శ్రీధర్ వర్మ ఐదు లక్షల రూపాయలకు హాస్పిటల్కు అవసరమైన పరికరాలను అందించి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు వారికి హాస్పిటల్ తరఫున ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే.

## జనవాణి కార్యక్రమం లో పాల్గొన్న బెజవాడ దినేష్.



**జిల్లా ఇంచార్జ్ జూలై 24(ప్రభ ప్రతినిధి ):** రెండవ రోజు మంగళగిరి లోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన జనవాణి కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ బెజవాడ దినేష్ పాల్గొన్నారు. భాదితుల నుండి అర్జీలు స్వీకరించటం జరిగిందని. జనవాణిలో ప్రజల భాధలు, సమస్యలు తెలుసుకొని తక్షణమే పరిష్కరించ గలిగిన వాటిని పరిష్కరించటం జరిగిందని, మరి కొన్ని సంబంధిత శాఖల ప్రతినిధులకు బదిలీ చేయటం జరిగిందని ఇటువంటి కార్యక్రమం లో పాల్గొనే ఈ అవకాశం తనకు కల్పించిన జనసేన అధినేత ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు జనసేన పార్టీ పెద్దలు ప్రతి ఒక్కరికి పేరు పేరు నా ధన్యవాదాలు తెలిపినట్లు దినేష్ తెలియజేసారు. ఈ కార్యక్రంలో మురళి కృష్ణ ,రాయపాటి అరుణ మరియు మృదుల పాల్గొనటం జరిగిందని వారితో కలిసి పార్టీ అప్పగించిన పనిని చేయడం తనకు చాలా సంతోషంగా ఉంద న్నారు.

ప్రభ
శుక్రవారం 25 జులై 2025

# తెలుగుదేశం పార్టీ సంక్షేమ ఫలాలను విమర్శించిన వైఎస్ఆర్సిపి నాయకులు



**ప్రభ వాకాడు ప్రతినిధి** వాకాడు మండల కేంద్రంలోని నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి కళాక్షేత్రమందు గురువారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ మేరీగ మురళి తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాలను విమర్శించారు సూపర్ సిక్స్ లో ఏ ఒక్క పథకం కూడా ప్రజలకు సరిగ్గా అందలేదని జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నవరత్నాలు ప్రవేశపెట్టి ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకున్నారని ఆయన అన్నారు మరియు తిరుపతి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కొడవలూరు భక్తవత్సల రెడ్డి మాట్లాడుతూ వాకాడు మండలంలో తెలుగుదేశం పార్టీ అరాచకాలను ఆపలేక పోతున్నారని తప్పుడు కేసులు బనాయించడం పేద ప్రజలు సంక్షేమ ఫలాలను ఇవ్వడంలోనూ విఫలమయ్యారని ఆయన ఈ కార్యక్రమంలో వాకాడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వాకాడు జడ్పిటిసి రౌతు రామకృష్ణ పాపా రెడ్డి రాజశేఖర్ రెడ్డి వాకాడు సర్పంచ్ బండి నాగరత్నమ్మ మాజీ మండల అధ్యక్షులు రవణమ్మ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తుపిలి మధు రెడ్డి బి వెంకటరత్నం పెళ్లూరు కోటిరెడ్డి నెల్లూరు పెంచల్ రెడ్డి గూడూరు సుధాకర్ రెడ్డి వాకాటి రవి వైస్ ఎంపీపీ వాటంగారి వెంకటరమణయ్య పోలయ్య నరసింహులు తదితరు నాయకులు పాల్గొన్నారు

# శ్రీకాళహస్తి చైర్మన్ పదవి చెంచయ్య నాయుడుకే, బొజ్జల సుధీర్ రెడ్డి



**శ్రీకాళహస్తి, టౌన్ ప్రభప్రతినిధి** ఆల్రెడీ డిస్కషన్ స్టేజ్ లో ఉంది డెఫినెట్గా గా నేను కూడా తెలుగుదేశం పార్టీ తరపు నుంచి ఒకే ఒక్క పేరు పంపించినాను. చెంచయ్య నాయుడు నేను వేరే పేరు ప్రపోజ్ చేయలేదు. నేను కూడా చిత్తశుద్ధి ఉన్న మనిషిని. చెంచయ్య నాయుడు గారు ముందు నుంచి పార్టీ కోసం పని చేసినారు కేసులు పెట్టించుకున్నారు కొట్టించుకున్నారు. వాళ్లంతా కూడా వాళ్ళ మామ రాంబాబు ఉన్నారు. తర్వాత ఈయన వచ్చినాడు గడిచిన పది సంవత్సరాల నుంచి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల్లో అన్నింటిలో పాస్ పేట్ చేసి, ఇంటిలో ముందంజలో ఉండి అన్నింటిలో ముందుండి పనిచేసిన వ్యక్తి చెయ్య నాయుడు. డెఫినెట్గా నేను ఇప్పటివరకు నేను చెప్పలేదు ఫస్ట్ టైంచెప్తున్నా ఒక వ్యక్తి పేరు ప్రపోజ్ చేసినాను అంజయ్య నాయుడు. డెఫినెట్ గా నూటికి వెయ్యి శాతం తెలుగుదేశం పార్టీకే గుడి చైర్మన్ పదవి వస్తుంది అని ఆశిస్తున్నాను. ఎందుకంటే మన కష్టం మన శ్రమ అందరం కలిసి పని చేశాం. తెలుగుదేశం కుటుంబానికి కూటమి ప్రభుత్వంలో తెలుగుదేశానికే చైర్మన్ పదవి వస్తుందని నమ్ముతున్నాను వారం రోజులు లోపల బోర్డు ఫామ్ చేస్తారు బోర్డు మెంబర్స్ లో జనసేన బిజెపికి పచ్చని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి చెప్పినారు.

# ఎరువుల వాడకం పై అవగాహన



**తోటపల్లి గూడూరు ప్రభ రిపోర్టర్**టీపీ గూడూరు మండలం ఇసుక పాలెం రైతు సేవ కేంద్రం పరిధిలో జిల్లా వనరుల కేంద్రము నెల్లూరు వారి ఆధ్వర్యంలో "ప్రధానమంత్రి రాష్ట్ర కృషి వికాస్ యోజన " శిక్షణనిర్వహించడం జరిగినది. ఈ శిక్షణలో శ్రీమతి %జ%. మారుతీ దేవి సహాయ వ్యవసాయ సంచాలకులు జిల్లా వనరుల కేంద్రము వారు సమతుల ఎరువుల వాడకము సమగ్ర పోషక యాజమాన్యం గురించి వివరించారు. ఖరీఫ్ సీజన్లో ప్రధానంగా వరి పంటకు 105 కేజీల యూరియ మూడు దఫాలుగా మూడు సమభాగాలుగా దమ్ము చేసే సమయంలో,నాట్లు వేసే సమయంలో, పిలకలు కట్టే దశలో, చిరు పొట్ట దశలో వేసుకోవాలని సూచించారు. మోతాదుకు మించి వాడితే పురుగులు తెగుళ్ల ఉధృతి ఎక్కువై తద్వారా ఖర్చు పెరుగుతుందని తెలిపారు. కిరణ్ కుమార్ రెడ్డి కెవికె శాస్త్రవేత్త నెల్లూరు జీవన ఎరువులు అజోల్ల, అజోస్పైరిలం, అజిటోబక్టర్ వాడకం గురించి రైతులకు వివరించారు. ఈ జీవన ఎరువుల వాడకం వలన రసాయన ఎరువుల వినియోగం 20 నుంచి 25 శాతం తగ్గుతుందని తెలిపారు. ఇఫ్కో మేనేజర్ లక్ష్మీ నారాయణ నానో యూరియ, నానోడిఏపీ,నానో జింక్,నానో కాపర్ వాడకంపై అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి శ్రీమతి శిరీష రాణి ప్రస్తుతం వ్యవసాయ శాఖలోఅమలవుతున్న పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, మండలములోని రైతులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పాఠశాలలో గుర్రం జాషువా వర్ధంతి కార్యక్రమం




**ప్రభా ప్రతినిధి.. వెంకటగిరి** నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా 54వ వర్ధంతి కార్యక్రమం వెంకటగిరి రూరల్ మండలం మన్యగుంట ఫౌండేషన్ పాఠశాలలో ఉపాధ్యాయులు అప్పిని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులకు గుర్రం జాషువా గురించి వివరించారు వీరయ్య లింగమ్మ దంపతుల సంతానం గుర్రం జాషువా ఆయన ఎన్నో చీత్క రాలు ఎదుర్కొన్నారు ఆయన కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని మూఢచారులపై తిరగబడ్డాడు నవయుగ చక్రవర్తిగా దళిత వర్గ జ్వాల స్పూర్తి అనే బిరుదులు కలవు ఆయన 36 గ్రంథాలు మరెన్నో కవిత ఖండికలు రాశాడు వీటిలో గబ్బిలం ఈయన రచనల్లో సర్వోత్తమైనది ప్రధాన రచన 1970లో భారత ప్రభుత్వం పద్మభూషణం పురస్కారాన్ని అందుకున్నారు 1971 జూలై 24వ తేదీన ఆయన స్వర్గస్తులైనారు ఆయన జీవితం ఎందరికో ఆదర్శంఅయిందని వివరించారు విద్యార్థులు పాల్గొన్నారు

# వైసీపీ 11 సీట్లకే పరిమిత అయిన నాయకులు తీరు మారలేదు

### గుణపాటిపాలెం లో వైసీపీ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించిన

### చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు నాయకులు



**చిట్టమూరు ప్రభ ప్రతినిధి:**గుణపాటిపాలెంలో వైసీపీ నాయకులు చేసిన వ్యాఖ్యలను తెలుగుదేశం పార్టీ చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు, పలువురు నాయకులు తీవ్రంగా ఖండించారు. గురువారం చిట్టమూరు మండల పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. గత ఐదేళ్ల నిరంకుశ,నియంతృత్వ పోకడలతో ప్రజాక్షేత్రంలో మద్దతు కోల్పోయిన వైయస్సార్సీపీ, మురళీధర్ చారిత్రాత్మక విజయాన్ని అందుకున్న పాశిం సునిల్ పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. 11 సీట్లతో జనం చీకొట్టినా సుద్దులు చెబుతున్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ బ్రాండ్ అని,గ్రామాల అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని,కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తుందన్నారు. వేల కోట్లు మింగేసి..డిజిటల్ లావాదేవీలు ఎత్తేసి ప్రజల జీర్ణాశయంలో విషం పోసిన వాళ్లు ఇప్పుడు నిద్రలేచి ఇది కక్ష సాధింపని గొంతెత్తుతున్నారన్నారు. చేస్తే తప్పు కాదు..అడిగితే కక్షని నోరు పారేసుకునే వైసీపీ నాయ కుల బుద్ధి,తీరు మారలేదన్నారు. ఎమ్మెల్సీగా అర్ధ రూపాయి అభివృద్ధైనా చేయని మురళీధర్ అభివృద్ధే ధ్యేయంగా,నిత్యం ప్రజలతో మమేకమై పనిచేస్తున్న ఎమ్మెల్యే అభివృద్ధిపై ప్రశ్నించే అర్హత లేదన్నారు. చేసిన పాపాలకు ఎవరైనా శిక్షఅనుభవించాల్సిందేనన్న కిషోర్ నాయుడు ప్రజలు కర్రు కాల్చి వాతపెట్టినా వైసీపీ తీరు మారకపోవడం విచారకరమన్నారు. ప్రజా కోర్టులో స్పష్టమైన తీర్పుతో దిమ్మ తిరిగి బొమ్మ కనబడినా నిస్సిగ్గుగా ఆరోపణలు చేయడం వైఎస్ఆర్సిపి నాయకులకు అలవాటుగా మారిందన్నారు. ఓటమి భారాన్ని తట్టుకోలేక, చంద్రబాబు అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రజలకు సేవకులమని మరచి నియంత, నిరంకుశ పోకడలతో అసత్య ఆరోపణలు చేస్తుండడం వైయస్సార్సీపీకి కొత్తేమి కాదన్నారు. ధర్మాన్ని పాటిస్తూ సత్సంప్రదాయాన్ని కొనసాగిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన చారిత్రాత్మకమని,ప్రజాతీర్పును గుర్తెరిగి,ప్రజాస్వామ్య హననాన్ని మాని విమర్శలు మానుకోవాలని లేకుంటే తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగానే ఉన్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో గ్రామాల దశ, దిశ మారాయని,గ్రామ సభల ద్వారా సమస్యలను గుర్తించి, సదుపాయాలు కల్పించి ప్రజలకు మెరుగైన వసతులు అందుబాటు లోకి తెచ్చామన్నారు. అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే 4కోట్లు 35 లక్షలతో అభివృద్ధి చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుంది. 2014 నుండి 2019 వరకు గ్రామాలలో చంద్రబాబు నాయుడు వేసిన సిసి రోడ్లు,విద్యుత్ దీపాలు తప్ప వైసీపీ ప్రభుత్వ హయాంలో చేసిన ఒక పని కూడా గ్రామాలలో కనిపించలేదని,నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోని ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించి గ్రామాల అభివృద్ధితో దేశంలోనే రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలిపేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. స్థానిక సంస్థలు ఎన్నికల్లో అఖండ విజయాలు నమోదుచేసి సత్తా చాటుతామన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల కార్యదర్శి గుంపర్ల చిన్నారావు,నాయకులు మారంరెడ్డి జనార్దన్ రెడ్డి, గుండుబోయిన కస్తూరయ్య,కామిరెడ్డి సునీల్ రెడ్డి,బసివిరెడ్డి కృష్ణారెడ్డి,మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ రషీద్,బీసీ సెల్ మండల అధ్యక్షులు దొడ్డగ వెంకటరమణయ్య,యువత మండల అధ్యక్షులు దువ్వూరు సాయిమౌళి రెడ్డి ,కంటేపల్లి దేవుడు, కాపులూరు చెంచురామయ్య ఆచారి,కొల్లూరు మణి,బందిలి అంకయ్య,సుధాకర్ రెడ్డి,శివారెడ్డి, నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీవారిపై అచంచలమైన భక్తిని చాటుకున్న భక్తుడు.



**తిరుపతి /ప్రభ న్యూస్/జూలై 24**మరణానంతరం వీలునామా ద్వారా టీటీడీకి రూ.3 కోట్ల విలువైన నివాస గృహం, రూ.66 లక్షలు విరాళంహైదరాబాద్ కు చెందిన మాజీ ఐఆర్ఎస్ అధికారి స్వర్గీయ శ్రీ వై.వి.ఎస్.ఎస్. భాస్కర్ రావు తన మరణానంతరం వీలునామా ద్వారా టీటీడీకి రూ.3 కోట్ల విలువైన నివాస గృహంతో పాటు తన బ్యాంకు ఖాతాల్లో దాచుకున్న రూ.66 లక్షలను విరాళంగా అందించి అచంచలమైన భక్తిని చాటుకున్నారు. హైదరాబాద్ వనస్థలిపురం ప్రాంతంలో ఉన్న "ఆనంద నిలయం" అనే 3,500 చదరపు అడుగులు గల భవనాన్ని, ఆధ్యాత్మిక కార్యకలాపాల కోసం ఉపయోగించాలన్న ఉద్దేశంతో ఆయన టీటీడీకి విరాళంగా ఇస్తున్నట్లు వీలునామాలో పేర్కొన్నారు. తను బ్యాంకులో దాచుకున్న సొమ్మును టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుకు రూ.36 లక్షలు, శ్రీ వేంకటేశ్వర సర్వ శ్రేయాస్ ట్రస్టుకు రూ.6 లక్షలు, శ్రీ వేంకటేశ్వర వేద పరిరక్షణ ట్రస్టుకు రూ.6 లక్షలు, శ్రీ వేంకటేశ్వర గో సంరక్షణ ట్రస్టుకు రూ.6 లక్షలు, శ్రీవేంకటేశ్వర విద్యాదాన ట్రస్టుకు రూ.6 లక్షలు, శ్రీవాణి ట్రస్టుకు రూ.6 లక్షలు విరాళంగా అందివ్వాలని సంకల్పించారు. తన జీవితాంతం శ్రీవేంకటేశ్వరస్వామి సేవలో అంకితమై ఉండాలని ఆకాంక్షించిన శ్రీ భాస్కర్ రావు అంతిమ కోరిక మేరకు ఆయన మరణానంతరం ట్రస్టీలు శ్రీ ఎం.దేవరాజ్ రెడ్డి, శ్రీ వి.సత్యనారాయణ, శ్రీ బి.లోకనాథ్ లు వీలునామా ప్రకారం టీటీడీకి చెందాల్సిన ఆస్తి పత్రాలు, చెక్కులను గురువారం ఉదయం శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో శ్రీ సీ.హెచ్. వెంకయ్య చౌదరి అందజేశారు. ఈ మేరకు శ్రీ భాస్కర్ రావు గారి ట్రస్టీలను అదనపు ఈవో సత్కరించి ఈ సత్కార్యానికి కృషి చేసినందుకు గాను అభినందనలు తెలియజేశారు.

# త్వరలో బిజెపి మండల అధ్యక్షుడు ప్రమాణ స్వీకారం




**మనుబోలు - ప్రభ ప్రతినిధి** బిజెపి మనుబోలు మండల అధ్యక్షునిగా ఇటీవల వాసిరెడ్డి రామిరెడ్డి ఎన్నికైన విషయం అందరికీ తెలిసిందే బిజెపి తో పాటు పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఆయన ప్రమాణ స్వీకార కార్యక్రమం అతి త్వరలో నెల్లూరులో ఉండే అవకాశం ఉన్నట్లు బిజెపి శ్రేణులు తెలుపుతున్నాయి పార్టీలో చేరిన అనంత కాలంలోనే పార్టీ అధిష్టానం ఆయన సేవలను గుర్తించి పదవిని కేటాయించింది ఆయన బిజెపి కార్యకర్తలు నాయకులను కలుపుకుంటూ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు బద్వేలు బెల్ట్ లో రామిరెడ్డి కు ప్రత్యేక వర్గం కార్యక్రమం విజయవంతం చేసే సిద్ధమవుతోంది గతంలో ఆయన వైసీపీలో పనిచేసి తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు ప్రస్తుతం బిజెపిలో మండల అధ్యక్షుని పదవి పోషించ బోతున్నారు మండల వ్యాప్తంగా అందరి కళ్ళ ఆయన మీదే ఉన్నాయి రాబోయే రోజుల్లో బిజెపి మండలంలో మరింత బలోపేతం కావడం ఖాయమని తెలుస్తోంది ఇప్పటికే బలమైన యువ నేతగా పేరు ఉన్న వాసిరెడ్డి రామిరెడ్డి ఏ విధంగా అడుగులు వేస్తారో చూడాల్సి ఉంది

## కీటక జనిత వ్యాధుల పై అవగాహన

**ఉదయగిరి ప్రభ ఆర్ సి ఇంచార్జ్:** కీటక జనిత వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గురువారం అవగాహన కల్పించారు. డెంగ్యూ, చికెన్ గున్య, మలేరియా, ఫైలేరియా, మెదడు వాపు వంటి కీటక జనిత వ్యాధుల పట్ల నర్రవాడ పి హెచ్ సి వైద్యులు హరీశ్ తెలిపారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వలు లేకుండా చూడాలని దోమ వృద్ధికి నిరోధక చర్యలు చేపట్టాలని సూచించారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిబద్ధతతో పాటించాలన్నారు. ఉదయగిరి మలేరియా సబ్ యూనిట్ అధికారి నౌషద్ బాబు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ



**ప్రభ ప్రతినిధి - సైదాపురం**నెల్లూరు జిల్లా సైదాపురం మండలం లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలం అయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శుక్రవారం వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం 3:00 గంటలకు అనంతమడుగు పంచాయితీ లింగసముద్రం గ్రామపంచాయతీలో గడపగడపకు "సుపరిపాలన లో తొలి అడుగు" కరపత్రాలు ఆవిష్కరించి కరపత్రాలను పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకు తిరిగి ప్రజలకు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సుభద్ర , ఎంపీడీవో రవీంద్రబాబు, ఏపీవో సురేంద్రబాబు, మండల కూటమి నాయకులు సుబ్రహ్మణ్యం నాయుడు, దిలీప్ నాయుడు, కారణం శ్రీనివాసులు నాయుడు, గిద్దలూరు శ్రీనివాసులు నాయుడు టిడిపి యూత్ నాయకులు ఇదితరులు పాల్గొన్నారు

# సమాచార హక్కు చట్టం 2005 పై అవగాహన. -ఏడిఏ నాగప్రసాద్.

**వాల్మీకిపురం జూలై 24( ప్రభా ప్రతినిధి.)** స్థానిక పట్టణం తిరుపతి రోడ్డులో గల సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయములో ఏడిఏ నాగ ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం సమాచార హక్కు చట్టం 2005 పై అవగాహన సదస్సు జరిగింది. సదస్సుకు హాజరైన ఏడిఏ మాట్లాడుతూ చట్టం యొక్క ప్రాధాన్యత ప్రజలు అడిగిన ప్రభుత్వ కార్యక్రమములు పథకాల యొక్క సమాచారము సకాలంలో ఇవ్వవలసిన బాధ్యత గురించి వివరించడం జరిగి%శీ%ది. ఈ సమాచార హక్కు చట్టం రైతులకు ప్రజలకు తెలియజేయవలసిన బాధ్యత సిబ్బందిపై ఉందని, ప్రజలకు చట్టము పై అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ సిబ్బందికి, ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బందికి సూచన చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి మురళీమోహన్, ఉద్యానవన శాఖ అధికారి ఈశ్వర ప్రసాద్ రెడ్డి, వ్యవసాయ శాఖ సిబ్బంది,ప్రకృతి వ్యవసాయక శాఖ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు వైద్యశాలలు రోగులకు వైద్యం ప్రాణ సంఘటనల మారిన వైనం.



**పీలేరు నియోజకవర్గం ఆర్సి ఇంచార్జ్ ప్రభ ప్రతినిధి 24** సంపాదనే లక్ష్యంగా పీలేరు పట్టణంలోని ప్రైవేట్ వైద్యశాల వైద్యం రోగులకు ప్రాణ సంఘటనల మారాయని మాలమహానాడు కార్యాలయం బుధవారం జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ అన్నారు ఈ సందర్బంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ గత కొంతకాలంగా పట్టణంలోని ప్రైవేటు వైద్యశాలలలో వైద్యం వికటించి రోగులు ప్రాణాలు పోగొట్టుకోవడం అస్వస్థతకు గురికావడం వంటి వరుస సంఘటనలతో జరిగాయని అన్నారు, సంపాదనే లక్ష్యంగా ప్రైవేటు వైద్యశాల ల నిర్వాహకులు ఉండడం సిగ్గుచేటని గతంలో మాలమహానాడు నాయకులు పలుమార్లు జిల్లా ఉన్నతా ధికారులకు ఫిర్యాదు చేసినా వారిపై చర్యలు చర్యలు తీసుకోవడం శూన్యమని అన్నారు, ఏదైనా సంఘటన జరిగితే తుతూ మంత్రంగా విచారణ బృందం రావడం నామమాత్రపు విచారణ చేయడం నివేదికలను ఉన్నతాధికారులకు సమర్పించడం జరుగుతున్నదే తప్ప రోగులకు న్యాయం జరగడం లేదని అన్నారు, గతంలో ఓ ప్రముఖ చిన్న పిల్లల వైద్యశాల నందు 6 సంవత్సరాల చిన్నారి వైద్యం వికటించి అస్వస్థకు గురి కావడంతో ఓ ప్రముఖ ప్రభుత్వ వైద్యులు కొంతమంది పెద్ద మనుషుల ద్వారా వారి కుటుంబ సభ్యులతో బిరసారాలు చేసి ముడుపులు చెల్లించుకుని చేతులు దులుపుకున్న సంఘటన మరువకముందే ఓ ప్రముఖ ప్రైవేట్ వైద్యశాల నందు శస్త్ర చికిత్స వికటించి మహిళ మృతి చెందిన సంఘటన జరిగినదని ఇటీవల మరొక ప్రైవేట్ ఆసుపత్రి నందు చికిత్స అనంతరం గుండెపోటుతో చనిపోయాడని అన్నారు, ఇకనైనా ప్రభుత్వ ఉన్నత అధికారులు ఈ ప్రైవేటు వైద్యశాలలపై దృష్టి సారించి రోగుల ప్రాణాలను కాపాడేందుకు తగిన చర్యలు తీసుకొని రోగులకు వారి ఆరోగ్యానికి న్యాయం జరిగేలా చూడాలని అన్నారు అలా జిల్లా ఉన్నత వైద్య అధికారులు చర్యలు తీసుకోని ఎడల ఈ సమస్యలపై వైద్యశాఖ మంత్రి వారి దగ్గరకు సమస్యలను రాష్ట్ర మాల మహానాడు ఆధ్వర్యంలో తీసుకోవడం జరుగుతుందని తుమ్మల ధరణి కుమార్ తెలిపారు .

## నవాబుపేటలో గడపగడపకు సుపరిపాలన కరపత్రాలు పంపిణీ..





**రాపూరు ప్రభ ప్రతినిధి** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన సందర్భంగా సుపరిపాలన సూపర్ సిక్స్ కరపత్రాలను నవాబుపేట ఎస్టి కాలనీలో నవాబుపేట తెలుగుదేశం పార్టీ నాయకులు సమయం ప్రసాద్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గోవిందు రంగయ్య మాదిగ, టిడిపి నాయకులు అడ సనపల్లి వేమయ్య, నవాబుపేట బూత్ కన్వీనర్ వెంకయ్య ఇంటింటికి తిరిగి కరపత్రాన పంపిణీ చేశారు. వికలాంగులకు 6000 పెన్షన్, వృద్ధులు వితంతువులకు 4000 పెన్షన్, ఎంతమంది పిల్లలు ఉన్న అందరికీ తల్లికి వందనం, ఉచిత గ్యాస్, ఇవన్నీ ప్రజలకు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకుని చంద్రబాబు పరిపాలన, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమాన్ని వారికి వివరించారు. ఎస్టీ కాలనీలో రోడ్డు, కరెంటు స్తంభాలు వేయాలని గ్యాస్ సిలిండర్ చాలా మందికి లేనందున మాకు గ్యాస్ సిలిండర్ లు వచ్చే ఏర్పాటు చేయమని వారి సమస్యలను తెలిపారు. రాపూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకుల దృష్టికి తీసుకెళ్లి వారి ద్వారా వెంకటగిరి నియోజకవర్గ శాసనసభలు కురుగొండ్ల రామకృష్ణతో మాట్లాడి మీ సమస్యలు పరిష్కరిస్తారామని వారు తెలిపారు.

## అక్రమ కట్టడాలను తొలగించాలని పుల్లూరు గ్రామ ప్రజలు అధికారులకు వినతి



**ఖాజీపేట ప్రభ ప్రతినిధి** కడప జిల్లా మండల కేంద్రమైన ఖాజీపేట లోని పుల్లూరు పంచాయతీ పరిధిలో గల పుల్లూర మాల వాడలో సర్వే నంబర్ 307 301 భూమిలో గల స్థలాన్ని ఆక్రమణ చేసి పంట కాలవను పూడ్చి ఇదే గ్రామానికి చెందిన మీసాల.పూర్ణిమ %ష/శీ% మీసాల.ప్రసాద్ మీసాల.వెంకటసుబ్బయ్య తండ్రి సుబ్బన్న అలియాస్ బుంగయ్య అను కొందరు వ్యక్తులు అక్రమంగా గృహాన్ని నిర్మిస్తున్నారని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పంట కాలవను పూడ్చి అక్రమ కట్టడాలు కట్టడం వలన వర్షం వచ్చిన ప్రతిసారి పంట పొలాల్లోని నీరు గ్రామంలోని కొన్ని గృహాలలోనికి వర్షపు నీరు చేరుతుందని ఆ నీటితో పాటి విషపురుగులు పాములు తేళు అనేక రకమైన విష పురుగులు సంచారం జరుగుతుందని గ్రామ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నామన్నారు 307/1 సర్వేనెంబర్ కు దక్షిణం వైపు 301 సర్వేనెంబర్ రాస్తా సిసి రోడ్డు గ్రామంలో గల రోడ్డుమీద అక్రమంగా గృహా నిర్మాణం చేయడం వలన గ్రామ ప్రజలకు మరియు పక్క గ్రామాల ప్రజలకు రైతులకు వారి పంట పొలాల్లోకి వ్యవసాయ పనుల మీద వెళ్లడానికి ఇబ్బందికరంగా ఉందని 500 ఎకరాలు ఆయకట్టు ఉందని రైతులు అనునిత్యం వరిగడ్డి మరియు పిండి మూటలు అనేక రకమైనటువంటి వ్యవసాయ సామాగ్రిని ట్రాక్టర్లు ఎద్దుల బండ్లు ద్వారా రవాణా చేయుటకు ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సదరు సమస్య పైన గ్రామ ప్రజలు మరియు పక్క గ్రామాల రైతులు సంతకాలు చేసి సోమవారం రోజున కడప జిల్లా కలెక్టర్ కు మరియు బుధవారం రోజున స్థానిక తహసిల్దార్ కు మండల అభివృద్ధి అధికారికి ఖాజీపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ కు పంచాయతీ సెక్రటరీకి సమస్యను వినతి పత్రం ద్వారా విన్నవించుకున్నా మన్నారు అంతేకాకుండా నిర్మాణం చేస్తున్న ఆ గృహాలకు అధికారుల అనుమతులు తీసుకోలేదు అక్కడ వేసిన వెంచర్ కూడా అధికారుల అనుమతులు తీసుకోలేదని ప్రజలు వాపోతున్నారు కావున మండల అధికారులు మరియు జిల్లా అధికారులు మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ సమస్యపై తక్షణమే స్పందించి విచారణ చేసి అక్రమంగా నిర్మాణం చేస్తున్న గృహాలను తొలగించి గ్రామ ప్రజలకు రైతులకు పక్క గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని వారు కోరారు

## ఆసుపత్రికి వచ్చే రోగులు మన అతిధులు మండల ప్రత్యేక అధికారి కృష్ణ కిషోర్.



**పీలేరు నియోజకవర్గ ఆర్సి ఇన్చార్జ్ ప్రభ ప్రతినిధి 24** ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే రోగులు మన అతిధులు వారిని గౌరవించడం మన విధి అని ప్రత్యేక అధికారులు కృష్ణ కిషోర్ మండల అభివృద్ధి అధికారి శివసంకరయ్య సంయుక్తంగా అన్నారు,గురువారం కలెక్టర్ వారి ఆదేశాల మేరకు పీలేరు మండలం రేగల్లు ప్రాథమిక పిహెచ్సి ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ను మండల ప్రత్యేక అధికారులు విజిట్ చేసి ప్రభుత్వ వైద్యశాల పరిసరాలు వాటిసుభ్రత కాన్పులు చేయుగది మరుగుదొడ్లు మందులు ఇచ్చుగది రక్త పరీక్షలు చేయు గది సిబ్బంది యొక్క పనితీరును పి హెచ్ సి ప్రధాన వైద్యాధికారిని డా" రాధ మాధావి ని ఆడిగితెలుసుకొని సంతృప్తిని వ్యక్తపరిచారు,కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారులు శివసంకరయ్య ప్రధాన వైద్యాధికారులు రాధమాధవి డిప్యూటీ హెచ్ఇఓ కృష్ణమ్మ, పర్యవేక్షకులు చిన్నప్ప స్టాఫ్ నర్సులు ఫార్మసిస్ట్ తదితరులు పాల్గొన్నారు.

## అభయ భవిత విద్యార్థుల ఆత్మస్థైర్యమునకు సాధనము లాంటిది.



**జిల్లా ఇంచార్జ్ జూలై 24(ప్రభ ప్రతినిధి ):** అన్నమయ్య జిల్లా కరభలకోట మండలం లో రిడో స్వచ్ఛంద సేవా సంస్థ, గుర్రంకొండ వారి ఆధ్వర్యంలో, "అభయ భవిత" అను కార్యక్రమం అభయ ఫౌండేషన్ హైదరాబాద్ వారి సహకారంతో స్థానిక మోడల్ స్కూల్ మరియు ముదివేడు క్రాస్ లో ఉన్న స్వామి వివేకానంద ఉన్నత పాఠశాల యందు బాలికల రక్షణ అను అంశం పైన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సదస్సు నందు ముఖ్యంగా ప్రస్తుత పరిస్థితులలో అమ్మాయిలు బయట వెళ్లినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి ప్రయాణం చేసేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి మొదలగు అంశాలు 10 సూత్రాలతో కూడినటువంటి సందేశాన్ని ఈరోజు పిల్లలకు వివరించడం జరిగింది ఈ పది సూత్రాలు కూడా చాలా ఉపయోగకరంగా ఉంటాయని వక్తలు తెలియ పరచారు. ఇవి ప్రతి ఒక్కరూ అర్థం చేసుకొని అపత్కర పరిస్థితులలో వీటిని సద్వినియోగం చేసుకోగలిగితే రక్షణ పొందడానికి ఉపయోగపడుతుందని రిడో సంస్థ ప్రధాన కార్యదర్శి ఐలా ఈశ్వరయ్య తెలిపారు ఈ కార్యక్రమములో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ యోజన గాంధీ, మరియు వారి సిబ్బంది అదేవిధంగా స్వామి వివేకానంద పాఠశాల యందు హెడ్మాస్టర్ వారి సిబ్బంది మరియు 937 విద్యార్థులు పాల్గొన్నారు.ఇలాంటి కార్యక్రమాల పైన విద్యార్థుల వారి యొక్క అభిప్రాయాలను తెలియపరుస్తూ చాలా మంచి కార్యక్రమం ఇది మాకు బాగా ఉపయోగ పడుతుంది మా జీవితంలో ఇవి మేము ఎదగడానికి మమ్మల్ని మమ్మల్ని కాపాడుకోవడానికి రక్షించుకోవడానికి ఒక సాధనాల లాగా ఉపయోగపడతాయని విద్యార్థులు తెలియపరిచారు.అభయ భవిత అను కార్యక్రమము అభయ ఫౌండేషన్ హైదరాబాద్ వారి సహకారంతో రిడో స్వచ్ఛంద సేవా సంస్థ గుర్రంకొండ వారి ఆధ్వర్యంలో నిర్వహించినట్లు కేవలం విద్యార్థులలో అవగాహన కల్పించడం ఒక రకమైనటువంటి ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడం కోసం ఇలాంటి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య ఒక ప్రకటనలో తెలియపరిచారు ఈ కార్యక్రమంలో 937 మంది విద్యార్థులు,సిబ్బంది సంస్థ వారు ప్రాధాన కార్యదర్శి పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కాంస్య విగ్రహం ఆవిష్కరణకుభారీ ఏర్పాట్లు



**పెద్ద దోర్నాల ప్రభ ప్రతినిధి** పెద్ద దోర్నాల లోని ఎన్టీఆర్ కాంస్య విగ్రహం ఆవిష్కరణకుభారీ ఏర్పాట్లుసభ ఏర్పాట్లను పరిశీలించారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గటిడిపి ఇంచార్జ్.గూడూరి. ఎరిక్షన్ బాబు. టిడిపి నాయకులు.తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహం ఆవిష్కరణకుపెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. టిడిపి ఇంచార్జ్ . గూడూరి. ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో భారీగా నిర్వహించేలా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈ నెల 26 శనివారం ఉదయం ఎన్టీఆర్ కాంస్య విగ్రహావిష్కరణ ను విజయవంతం చేయండి. గూడూరి .ఎరిక్షన్ బాబు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్. ఏరువా. మల్లికార్జున్ రెడ్డి. తెలుగుదేశం సొసైటీ చైర్మన్ బట్టు. సుధాకర్ రెడ్డి. వల్లపునేని. కాశయ్య. ఎస్.కె. మాబు. మాజీ సర్పంచ్. వెచ్చ. హరి గోపాల్. దొడ్డ. శేషాద్రి. ఈదర. మల్లయ్య. కొప్పుల. సుబ్బారెడ్డి. ఎస్.కె. మంజూరు.దేసు నాగేంద్రబాబు. రావి కింది నరసింహారావు. దేవయ్య.చిన్న దోర్నాల సర్పంచ్ . వెంగల్ రెడ్డి. తాతి రెడ్డి. కర్రెవుల .రాజేంద్ర. ఎలకపాటి. చెంచయ్య. కటికల .దానం. కటికల శ్రీనివాసులు. రామ్ శెట్టి. కృష్ణ. నాయకులు ఈ ఏర్పాట్లను పరిశీలించారు. ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలనిటిడిపి నాయకులకు గూడూరి. ఎరిక్షన్ బాబు.సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులుతదితరులు పాల్గొన్నారు.


## ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి మేకపాటి సోదరులుదే



**ఉదయగిరి ప్రభ ఆర్ సి ఇంచార్జ్:** ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి చెందిందంటే మేకపాటి సోదరుల పుణ్యమేనని ఉదయగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉదయగిరి పట్టణంలోని రాణీ మహల్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన చంద్రబాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉదయగిరి నియోజకవర్గం లోని ఎనిమిది మండలాల్లో విద్యా పరంగా మేకపాటి సోదరులు ఎంతో అభివృద్ధి చేశారన్నారు. అలాగే రోడ్లు తాగునీటి వనరులను అభివృద్ధి చేయడంలో ముందంజ వేశారన్నారు. రాబోవు ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి తో పాటు ఉదయగిరి నియోజకవర్గంలో తనను గెలిపించుకోవాల్సిన అవసరం కార్యకర్తలపై ఉందన్నారు. గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నో అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎంపీపీ మూలే పద్మజా వినయ్ రెడ్డి, ఆలీ అహ్మద్, గొల్లపల్లి తిరుపతి, కల్లూరి వెంకటేశ్వర్ రెడ్డి, షేక్ పెద్ద మస్తానీ ఎస్ధాన్, ముర్తుజా హుస్సేన్, మూలే అక్కుల్ రెడ్డి, కల్లూరి రాజారెడ్డి, తిరుపతి నాయుడు, శ్రీనివాసుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చౌడేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు






**ప్రభప్రతినిధి - సంగం** : సంగం లోని కొత్తూరు ప్రాంతంలో వెలసి ఉన్న శ్రీ చౌడేశ్వరి అమ్మ తల్లి ఆలయంలో చౌడమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయ ప్రాంగణంలో భారీ చౌడమ్మ తల్లి ఆకృతిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తొగట వీర క్షత్రియులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కడవ బాణం కార్యక్రమం అందరినీ అలరించింది.కడవ బాణం గ్రామ పుర వీధుల్లో ఉత్సవం లా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా సుకమంచి సుగునమ్మ జ్ఞాపకార్థం భర్త సుకమంచి దశయ్య ,కుమారుడు భాస్కర్ కుటుంబసభ్యులు వ్యవహరించారు. అదే విధంగా సంగం మండల కేంద్రంలోని చౌడేశ్వరి దేవి ఆలయాల్లో చౌడమ్మ తల్లి జయంతి సందర్భంగా వేడుకలు ఘనంగా జరిగాయి.రాళ్లచెలిక ప్రాంతం లో వెలిసియున్న బాల చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.అమ్మవారికి చందన అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## పాఠశాలలు తనిఖీ చేసిన ఎంఈఓ 1 మస్తాన్ వలి

**ఉదయగిరి ప్రభ ఆర్ సి ఇంచార్జ్:** ఉదయగిరి మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను గురువారం ఎంఈఓ 1 షేక్ మస్తాన్ వలి తనిఖీ చేశారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మాసాయిపేట హరిజనవాడ, మాసాయిపేట మెయిన్, మాసాయిపేట ఉర్దూ పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అన్ని తరగతుల విద్యార్థుల అభ్యసన పఠన సామర్థ్యాలను పరిశీలిస్తూ విద్యార్థులకు ఆటపాటలతో పరిసరాలను పరిచయం చేస్తూ బోధన చేయాలని బోధన విద్యార్థులలో అంతర్గతంగా దాగి ఉన్న సామర్థ్యాలను నైపుణ్యాలను వెలికితీసే విధంగా ఉండాలని తెలియజేశారు. ఫిక్టోరియల్ డిక్షనరీలు, లైబ్రరీ పుస్తకాలు ప్రతి రోజూ విద్యార్థులు ఉపయోగించే విధంగా చూడాలని తెలియజేశారు. పాఠశాల యొక్క అన్ని రికార్డులను పరిశీలిస్తూ రికార్డులు ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉంచాలని తెలియజేశారు. ప్రతిరోజు పాఠశాల అనంతరం అరగంట పాటు రీడింగ్ అవర్స్ నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు షేక్ అర్షియా బేగం గారు పాల్గొన్నారు.



Printed published & owned by R.VINAY D.NO 1_4/4_20 kamakotinagar Vijayawada. Krishna dist ANDHRAPEDESH. Printed at Arunodaya note bookmanufacturees P Ltd. H no 33..5..8.papaiah streetseetharamapuram Vijayawada 520002 Krishna district.ANDHRAPRADESH. Editor : R. Vinay. Executive Editor : Valipi Srinivasulu.Cell no; 9494181170 Title Code : APTEL/16168 RNI NO. 2022/83523